నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# రాహుల్‌సభతో కాంగ్రెస్ శ్రేణులలో పెరిగిన ఉత్సాహం



**కామారెడ్డి నవంబర్26,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాకతో కామారెడ్డిలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. కామారెడ్డి సభకు కాంగ్రెస్ నాయకులు ఊహించిన దానికంటే అత్యధిక జనం స్వచ్ఛందంగా వచ్చారు. ఇందిరాగాంధీ మనుమడు వస్తున్నాడని వృద్దులు కూడా ఆయనను చూడటానికి వచ్చారు. దీనితో సభాస్థలి మొత్తం ఇసుకవేస్తే రాలనంతగా మారింది. రాహుల్ గాంధీ మాట్లాడుతున్నంతసేపు ఓపిగా ప్రజలు కూర్చొని విన్నారు. చాలామంది యువత ఆయనను చూడగానే ఈలతో కేరింతలలో చేతులు వూపుతూ అబివాదం చేశారు. కాంగ్రెస్ సుమారు లక్షాయాబై వేల మంది జనం గ్రౌండ్‌లో వుండగా ట్రాఫిక్ జామ్ కావడంతో చాలా మంది రాహుల్ మాట్లాడే సమయంకు అక్కడికి చేరుకోలేకపోయారు. ఏదీ ఏమైనా రాహుల్ పర్యటన విజయవంతమైంది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఆర్ఎస్ నుంచి బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి పోటీలో వుండటంతో హేమాహేమీలు నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. దేశం మొత్తం కామారెడ్డి చూస్తున్నది. మోడి, మందకృష్ణమాదిగా బిజెపి నుంచి ప్రచారం చేశారు. కెటిఆర్,హరీష్,కవితలు బిఆర్ఎస్ తరుపున ప్రచారం చేశారు.జనంస్వచ్ఛందంగా రావడంతో రాహుల్ పర్యటన హైలెట్‌గా మిగిలింది.రాహుల్‌సభతో కాంగ్రెస్ శ్రేణులలో పెరిగిన ఉత్సాహంకామారెడ్డి నవంబర్26,ప్రభాతవార్త : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాకతో కామారెడ్డిలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. కామారెడ్డి సభకు కాంగ్రెస్ నాయకులు ఊహించిన దానికంటే అత్యధిక జనం స్వచ్ఛందంగా వచ్చారు. ఇందిరాగాంధీ మనుమడు వస్తున్నాడని వృద్దులు కూడా ఆయనను చూడటానికి వచ్చారు. దీనితో సభాస్థలి మొత్తం ఇసుకవేస్తే రాలనంతగా మారింది. రాహుల్ గాంధీ మాట్లాడుతున్నంతసేపు ఓపిగా ప్రజలు కూర్చొని విన్నారు. చాలామంది యువత ఆయనను చూడగానే ఈలతో కేరింతలలో చేతులు వూపుతూ అబివాదం చేశారు. కాంగ్రెస్ సుమారు లక్షాయాబై వేల మంది జనం గ్రౌండ్‌లో వుండగా ట్రాఫిక్ జామ్ కావడంతో చాలా మంది రాహుల్ మాట్లాడే సమయంకు అక్కడికి చేరుకోలేకపోయారు. ఏదీ ఏమైనా రాహుల్ పర్యటన విజయవంతమైంది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఆర్ఎస్ నుంచి బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి పోటీలో వుండటంతో హేమాహేమీలు నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. దేశం మొత్తం కామారెడ్డి చూస్తున్నది. మోడి, మందకృష్ణ మాదిగా బిజెపి నుంచి ప్రచారం చేశారు. కెటిఆర్,హరీష్,కవితలు బిఆర్ఎస్ తరుపున ప్రచారం చేశారు.జనంస్వచ్ఛందంగా రావడంతో రాహుల్ పర్యటన హైలెట్‌గా మిగిలింది.

# ముస్లింలకు నిజమైన శత్రువు కాంగ్రెస్

## -కాంగ్రెస్ లౌకిక పార్టీ కాదు
## -బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:** ముస్లింలకు నిజమై శత్రువు కాంగ్రెస్ పార్టీ అని ముస్లిం సమాజాన్ని ఓటుబ్యాంకు వాడుకొని వదిలేసిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బిఆర్ఎస్ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ఎడపల్లిలో నవిపేట, జానకంపేట, నెహ్రూ నగర్ రోడ్‌షా నిర్వహించారు. ముస్లింల అభ్యున్నతికోసం కాంగ్రెస్ ఏమీచేలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో మతకల్లోలాలు జరుగుతున్నాయని గతంలో మన దగ్గర కూడా కాంగ్రెస్ హయాంలో తరుచూ మతకల్లోలాలు కర్ఫ్యూలతో భయంకరమైన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు.కార్‌కా నిషాన్ తెలంగాణకాషాన్ హై అనిఆమె వ్యాఖనించారు. బిఆర్ఎస్ ఏ ఒక్క మతం పట్ల వివక్ష ఉండదని ఆమె తెలిపారు. దేవాలయాలు, మసీదులు చర్చిలు గురుద్వారాలు అభివృద్ధి పరిచింది కెసిఆర్ మాత్రమే అని ఆమె తెలిపారు.తెలంగాణలో మతసామర్యసం వుంటే అభివృద్ధి జరుగుతుందని సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె తెలిపారు.

# కామారెడ్డికి కలిసొచ్చిన కాలం

## -దేశం దృష్టిని ఆకర్షిస్తున్న త్రిముఖ పోటి

**నిజామాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:**
కామారెడ్డి తీర్పు భారతదేశ చరిత్రలోనే గొప్ప తీర్పుగా లిఖిస్తుందని అంతా భావిస్తున్నారు. కామారెడ్డి ప్రజలకు కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకులు రాబోతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థిగా, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బిజెపి నుంచి కె.వెంకటరమణారెడ్డి బరిలో వున్నారు. కామారెడ్డిలో హేమాహేమిలు పోటీ చేస్తుండటంతో దేశం దృష్టిని ఇప్పుడు ఆకర్షించింది.కెసిఆర్‌ను ఓడించి దేశమంతా చర్చ జరిగేలా కాంగ్రెస్,బిజెపి ప్రయత్నం చేస్తుండటంతో ఇక్కడ పోటీ ఉత్కంఠత రేపుతోన్నది, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నామినేషన్ వేసిన రోజున కామారెడ్డికి కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య హాజరైనారు. ఆ సందర్భంగా కామారెడ్డిలో బిసిలను ఆకర్షించే రీతిలో బిసిడిక్లరేషన్‌ను విడుదల చేశారు. అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సహా అనేక మంది ప్రముఖ కాంగ్రెస్ నేతలు కామారెడ్డిని సందర్శిస్తుండటంతో కాంగ్రెస్‌హవా పెరిగింది. కెంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం వంటి నేతలు అక్కడకు వచ్చి ప్రచారంచేస్తున్నారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కామారెడ్డి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గల్ఫ్‌బాధితుల సమస్యను ముఖ్యంగా ఫోకస్‌పై పెట్టారు.గల్ఫ్ కార్మికులను ఆదుకోవడానికి సంక్షేమనిధిని ఏర్పాటు చేస్తామని వారి పిల్లలను చదివించి ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ కామారెడ్డి ప్రజలకు దగ్గరకావడానికి చూస్తున్నారు. కామారెడ్డి అర్బన్ ప్లాన్ విషయంలో రైతుల భూముల సేకరణ అంశపై గతంలో తలెత్తిన వివాదం ను ఉతంకిస్తూ గజ్వేల్ రైతులకు జరిగిన అనుభవం కామారెడ్డిలో పునరావృతం కాకుండా అప్రమత్తంగా వుండాలని కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కామారెడ్డిలో నన్ను గెలిపిస్తే మీకు బిడ్డగా వుంటాని రేవంత్‌రెడ్డి అంటున్నారు. కామారెడ్డి రైతుల భూములపై కన్నేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడ ఎమ్మెల్యే గా గెలవడానికి 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడరని ఆతరువాత 20వేల ఎకరాలకు కెసిఆర్ ఎసరుపెడుతారని రేవంత్ హెచ్చరిస్తున్నాడు. కామారెడ్డిలో కెసిఆర్ కూడా అంతే స్థాయిలో ప్రచారం చేస్తున్నారు .ఆయన తరుపున కెటిఆర్, హరీష్‌రావు, కవితలు ప్రచారం నిర్వహించి రోడ్ షోలు నియోజకవర్గంలో చేస్తున్నారు. మరోవైపు స్థానికుడైన బిజెపి అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి కూడా ఇద్దరు ప్రముఖులను ఒంటిచేత్తో ఢీకొంటున్నారు. స్థానికుడు కావడంతో ఆయనకు అన్నిరకాలుగా కలిసి వస్తుంది. వెంకటరమణారెడ్డి గత ఐదేళ్ళుగా పోటీ చేయడానికి గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు. బిఆర్ఎస్‌నుంచి గంపగోవర్ధన్, కాంగ్రెస్ నుంచి షబ్బీర్ అలీ వుంటే వెంకటరమాణరెడ్డి విజయం నల్లేరుపై నడకలా ఉండేదని స్థానికులు అంటున్నారు. ఏదీ ఏమైనా ఆయన చేసే ప్రచారం అందరిని ఆకర్షిస్తుంది. రాత్రికి కొండగల్ చేరుకొనే నాయకుడు కావాలా గజ్వేల్ చేరుకునే నాయకుడు కావాలా కామారెడ్డిలో ఎప్పటికి అందుబాటులో వుండే నాయకుడు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని వారికే తన విజయం ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఏదీ ఏమైనా కామారెడ్డి ఇప్పుడు ఒక హాట్ టాపిక్ అయింది. దేశం మొత్తం ఆటు వైపు చూస్తున్నది ప్రధానమంత్రి నరేంద్రమోడి కూడా అక్కడ ప్రచారంచేశారు. కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలో మోడి,యోగి ఆధిత్య నాథ్, నిర్మలా సీతారామ్, అమిత్‌షా ప్రముఖల పర్యటనలు కామారెడ్డి ప్రాధాన్యతను పెంచాయి.

# రాజ్యాంగానే మార్చాలంటున్న ప్రధాని మోడీ

## -అబద్దాలకోరు కెసిఆర్‌ను నమ్మవద్దు
## -మాలమహానాడు ఆత్మీయ సభలో షబ్బీర్ అలీ


మాలమహానాడులో షబ్బీర్ అలీ

**నిజామాబాద్ నవంబర్ 26,ప్రభాతవార్త:**
రాజ్యాంగ స్ఫూర్తి తెలియని మూర్ఖుడు నరేంద్రమోడీ రాజ్యాంగంనే మార్చేస్తానంటూ విర్రవీగుతున్నాడని తెలంగాణ శాసనసభ ఎన్నికల వేదికగా ఢిల్లీలో మోడీ పీఠం కదిలించడానికి అణగారినవర్గాలు ఏకంకావాలని నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు నిచ్చారు. నిజామాబాద్ పట్టణంలోని మున్నూరుకాపు కళ్యామంటపంలో షబ్బీర్ అలీ మాల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల కులం చాలా వెనుకబడి వుందని అన్ని రంగాలలో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అంబెద్కర్ అంటరాని కులాలు జాతులు ఐక్యంగా వుండాలని ఎస్సీ కులాలు వర్గీకరణతో విచ్చిన్నం కాకుండా వుండాలని కోరుకున్నాడని ఆయన గుర్తు చేశారు. దళితజాతి రాజకీయ అధికారంలోకి రాకుండా పూర్తిగా బానిసలుగా ఉంచాలని మనువాదులు అనుకుంటున్నారనని ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుతం తెలంగాణ ఎన్నికలల్లో మాదిగ ఓటు బ్యాంకును రాబట్టుకోవడం కోసం విభజన కుట్రలు చేస్తున్నారనిఆయన అన్నారు. బిజెపి పార్టీ నరేంద్రమోడీ ఎన్ని కుట్రలు చేసినా దళితులు కాంగ్రెస్ ఎంబడి వుంటారని అన్నారు. భవిష్యత్‌లో ఎస్సీలతో రాజకీయ క్రీడను బిజెపి ఆడుతోందని ఆయన అంబెద్కర్ వ్యాఖ్యలను ఉతకింస్తూ అప్రమత్తంగా వుండాలని కోరారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపింది ఇందిరమ్మ అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే బంధువులకు మాత్రమే అన్నిపథకాలు అందిస్తారని ఆయన ఆరోపించారు. దళిత బంధుపేరుతో దగా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణలక్ష్మీ నగదుతో పాటుగా తులం బంగారం ఇస్తామని అన్నారు. ఒక్కొక్క కాలనీకి మూడు నుంచి 500 ఇళ్ళు ఇస్తాము అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతిపైసా పేదలకు ఖర్చుపెడుతుంది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పేదల జీవితాలలో మార్పులు తీసుకొస్తాయి. అబద్దాలకోరు కెసిఆర్ మాటలు నమ్మకూడదని ఆయన హెచ్చరిక చేయాలని కోరారు. ప్రతిదళిత కుటుంబానికి మూడు ఎకరాలు భూమిస్తా అని చెప్పి ఇవ్వలేదు. దళితులును ముఖ్యమంత్రి చేస్తా అని చేయలేదు. మాలల్లో ఐక్యత రావాలని చదువుతో వారు అభివృద్ధి చెందుతారని అన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో పట్టభద్రులు మొత్తం 1142 మంది

**-చదువుకోని వారు 89 మంది, 5వ తరగతి పాసైన వారు 91 మంది**

**-8 పాసైన వారు 117 మంది, 10 పాసైన వారు 441, ఇంటర్మీడియట్ 330**

**నిజామాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:**
భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలో అత్యున్నతమైనదని చెప్పేందుకు నిదర్శనమిది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అందరూ సమానమే. ఎన్నికల్లో ఎవరైనా పోటి చేయొచ్చు. ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పబడే కొన్ని దేశాల్లో మహిళలు, నల్లవారు, తెల్లవారు, పేద, ధనిక ఆనే వివక్ష ఉంటుంది. కానీ, వివక్షలకు అతీతంగా అన్ని వర్గాలకు ఓటు హక్కు ఉన్న దేశం భారత్ కావడం గర్వించదగ్గ విషయం. ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల్లో పోటి చేస్తున్న అభ్యర్థుల సంఖ్య 2290 కాగా వారిలో చదువుకున్న వారితో పాటు చదువుకోని వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. 2018 లో పోటిలో ఉన్నవారి కంటె ఈ సారి నిరక్షరాస్యులు పెద్ద సంఖ్యలో పోటీలో ఉండటం విశేషం. అప్పుడు 48 మంది నిరక్షరాస్యులు ఉండగా, ఈ సారి 89 మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ నివేదిక ప్రకారం 2023 ఎన్నికల్లో పోటిలో ఉన్న అభ్యర్థుల విద్యార్హత వివరాలు ఇవి. నిరక్షరాస్యులు 89 మంది, అక్షరాస్యులు 26 మంది, 5 వ తరగతి చదివిన వారు 91 మంది, 8 వ తరగతి చదివిన వారు 117, 10 వ తరగతి చదివిన వారు 441, 12 వ తరగతి (ఇంటర్మీడియట్ ) చదివిన వారు 330, పట్టభద్రులు 392 మంది, వృత్తి విద్యాకోర్సులు చేసిన పట్టభద్రులు 242, పిజి చదివిన వారు 477, డాక్టరేట్ ఉన్న వారు 32 మంది (మొత్తం పట్టభద్రులు 1143), డిప్లొమా హోల్డర్లు 53 మంది ఉన్నారు.

2018 ఎన్నికల కంటె ఈ సారి కనీస అక్షరాస్యత ఉన్న వారి సంఖ్య కాస్తా ఎక్కువే. అప్పుడు 16 మంది ఉండగా ఈ సారి 26 మంది ఉన్నారు. 5 వ తరగతి చదివిన వారు 2018 లో 94 మంది ఉండగా, ప్రస్తుతం 91 మంది ఉన్నారు. 8 వ తరగతి చదివిన వారు 2018 లో 77 మంది ఉంటే ప్రస్తుతం 117 మంది, 10 పాసైన వారు 2018 లో 362 మంది ఉంటే ప్రస్తుతం 441 మంది ఉన్నారు. ఇంటర్మీడియట్ చదివిన వారు 2018 లో 266 మంది ఉంటే ప్రస్తుతం 330 మంది ఉన్నారు. 2018 లో డిగ్రీ చదివిన వారు 306 మంది ఉంటే ప్రస్తుతం 392 మంది ఉన్నారు. ప్రొఫెషనల్ పట్టభద్రులు 2018 లో 204 మంది ఉంటే ప్రస్తుతం 242 మంది, పీజీ చదివిన వారు 2018 లో 301 ఉంటే ప్రస్తుతం 477 మంది ఉన్నారు. డాక్టరేట్ ఉన్నవారు 2018లో 34 మంది ఉంటే ప్రస్తుతం 32 మంది ఉన్నారు. అలాగే, డిప్లొమా హోల్డర్లు 2018 లో 60 మంది ఉంటే ప్రస్తుతం 53 మంది ఉన్నారు.

# చేతి వేలికి సిరా గుర్తు.. వాడుకలోకి ఇలా..!

**నిజామాబాద్ నవంబరు 26 ప్రభాతవార్త**
దేశంలో ఎన్నికలు జరిగినా ప్రతిసారి చేతి వేలికి సిరా గుర్తు తప్పని సరి వేస్తారు. నేరేడు రంగులో ఉండే సిరా కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో తయారు చేస్తారు.ప్రతి ఓటరు తాను ఓటు హక్కును వినియోగించుకున్నానని చెప్పడానికి ప్రధాన గుర్తు వేలికి పెట్టే సిరా చుక్క. ఎన్నికల్లో బోగసు, రీసైక్లింగ్ ఓట్లను అరికట్టేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ సిరా చుక్క పద్ధతిని ప్రవేశపెట్టింది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. చెరిగిపోని గుర్తు వేలిపై వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కంపెనీకి అప్పగించారు. ఈ సిరాలో 7.25 సిల్వర్ నైట్రేట్ ఉండడం వల్ల వెంటనే చెరిగిపోదు.ఒక్కసారి వేలికి అంటిన ఇంకు దాదాపు 72 గంటల పాటు చెరిగిపోకుండా ఉంటుంది. 1962 ఎన్నికల నాటి ఉంచి దీనిని వాడుకలోకి తెచ్చారు.2006కు ముందు ఓటరు గోరు చర్మంపై మాత్రమే వేసేవారు. తర్వాత ఎడమ చేతి చూపుడు వేలు గోరుపై భాగం నుంచి కింది వరకు గుర్తుగా వేస్తున్నారు. ఈ సిరాను మన దేశంలోని ఎన్నికలకే కాదు 29 దేశాలకు సరఫరా చేస్తారట.శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఈజిప్టు, సిరియా, ఇరాక్, ఇండోనేషియా, నేపాల్, మయన్మార్, దక్షిణాఫ్రికా, సుడాన్, ఆస్ట్రేలియా, టర్కీ, అల్జీరియా వంటి తదితర దేశాల్లో ఎన్నికల సమయంలో ఇక్కడి నుంచి సరఫరా అయిన సిరానే వాడుతున్నారు. మైసూర్ మహరాజ్ నాల్మడి కృష్ణరాజు వడయారు ఈ కంపెనీని స్థాపించారు. స్వాతంత్ర్యానికి ముందు వరకు మైసూర్ రాజుల ఆధీనంలో ఉన్న ఈ కంపెనీ ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో దాదాపు 2.5 లక్షల సీసాలు అవసరం అవుతాయని ఎన్నికల సంఘం భావించి వాటిని సిద్ధం చేసింది. ఒక్కో సీసాలో 600-700 మంది ఓటర్ల వరకు గుర్తు వేయవచ్చు.

# తుది దశకు ప్రచారం

## -ఇక మిగిలింది పంపకాలే

**నిజామాబాద్ నవంబర్ 26,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులు మాత్రమే ఉంది. ఈ కొద్ది సమయం అన్ని పార్టీల అభ్యర్థులకు ఎంతో కీలకం. ఎలాగైనా ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలని బహుముఖ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమాలే ఎజెండాగా ముందుకు సాగింది. ఇక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మాత్రం అధికార పార్టీ లోపాలను, అవినీతిని, అక్రమాలను, నిరంకుశత్వాన్ని, నిరుద్యోగుల గోస, రైతుల కష్టాలను ఎత్తిచూపుతూ బరిలో ముందుకు నిలిచింది. బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక ఓటును బలపర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఇక బిజెపి మాత్రం ఎప్పటిలాగానే మోదీతో ముందుకు సాగుతుంది. నెలరోజులుగా ఎన్నికల కోలాహలం చివరి దశకు చేరుకుంది. టికెట్ కేటాయింపు, నామినేషన్లు, జంపింగ్‌లు, ప్రచారం.. ఇక తాయిలాకు తెరలేచింది. నవంబరు 9న నామినేషన్ పూర్తి అయిన తర్వాత అక్కడ నుంచి ఎన్నికల ప్రచారం నెమ్మదిగా మొదలైంది. ఆ తర్వాత 15న ఉపసంహరణ తర్వాత ఎన్నికల ప్రచారం బేగం పుంజుకుంది. ఆ వేగం క్రమంగా జాతీయ నాయకులు బిజెపి నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సిద్దరామయ్య, డికె శివకుమార్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, బిఎస్‌పి నుంచి ఆపార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితర నేతలు బహిరంగ షభలు, రోడ్‌షోలతో ఎన్నికల ప్రచారాన్ని ఉద్రూతలూగిస్తున్నారు.పార్టీ కీలకనేతలు, అభ్యర్థులు తమ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం ఇప్పటికే రెండు దఫాలుగా నిర్వహించి తమకు ఎందుకు ఓటేయాలో ప్రజలకు వివరించి చెప్పారు.అయితే ప్రజలు ఎవరు సభలకు పిలిచినా ర్యాలీలకు పిలిచినా భారీగా తరలివెళ్తున్నారు. కానీ ఓటు ఎవరికి వేస్తారు అని అంతు చిక్కని ప్రశ్నగానే మిగిలింది. ఎన్నికలు అనగానే అదో పండుగ వాతావరణంలా కనిపిస్తోంది. ఎందుకంటే నామినేసన్ మొదలుకొని ఓట్లు వేసే నాటి వరకు ఎక్కడ చూసినా జన సందోహం కనిపిస్తుంది. ఉదయం ప్రచారం, సాయంత్రం దావతుల మీద దావతులు జరగడం సహజం. ఇది ఇలా ఉంటే ఎన్నికలకు రెండు రోజుల ముందు నుంచి ఓటుకు నోటు విలువ కట్టి కొనుగోలు చేయడం రాజకీయ నాయకులకు తెలిసిన విషయమే. ఓటు కోసం డబ్బు, మద్యం పంపిణి కావాల్సి ఉంది. అధికార పార్టీ నేతలు హోట్ నుంచి ఓటు దక్కించుకునేందుకు కొంత ఎక్కువ సమయం చెట్టించి ఓట్లు వేయించుకోవాలని నిర్ణయంతో ఉన్నారు. డబ్బు ఖర్చయింది అనేది ముఖ్యం కాకుండా గెలిచామా లేదా అన్నది ప్రధానంగా అధికార పార్టీ నాయకులు అడుగులు వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో పంపకాలు మొదలు పెట్టినట్లు సమాచారం.ఇప్పటికే రూ.2వేల నుంచి రూ.3వేలు ఇస్తున్నారు. మరికొన్ని చోట్ల మాత్రం పోలింగ్‌కు రెండు రోజుల ముందు పంపిణి కోసం పోలీసుల కంటపడకుండా నగదును కీలకమైన నేతల ఇళ్లకు చేర్చారు. అయితే పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉఆన్నరని సమాచారం. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత వల్ల తమకు కలిసి వస్తుందని అధికార పార్టీ ఇచ్చిన స్థాయిలో తాము డబ్బులు ఇవ్వలేమని కాంగ్రెస్ నాయకులు బస్తీల్లో ఓటర్లకు నచ్చ చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే అభ్యర్థులకు సంబంధించిన డబ్బులు, మద్యం దాదాపుగా ఇప్పటికే చేరినట్లు తెలుస్తోంది. పోలింగ్ సమయం సమీపించడంతో ప్రధాన పార్టీలు తాయిలాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అన్ని రోజులు ఒక ఎత్తు చివరి రోజు మరోఎత్తు అన్న విధంగా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ప్రత్యర్థుల కంటే ముందే ఆకటుకోవాలనే లక్ష్యంతో నగరంలో అన్ని పార్టీలు ప్రలోభాలకు తెరతీశాయి. బస్తీలు, కాలనీల వారీగా, వర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ..వారికి కావాల్సింది చేస్తూ..ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పాటాపోటీగా సభలు, రోడ్డు షోలు, పాదయాత్రలకు విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి జనాలను సమీకరిస్తున్నారు.

# ఓటేసే విధానం తెలుసుకుందాం..

## -ఓటరుజాబితాలో పేరు తప్పనిసరి -ఎన్నికల నియమావళి పాటించాల్సిందే..

**నిజామాబాద్ నవంబర్ 26,ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది. అందుకే ఓటు హక్కు పారదర్శకంగా వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుంది. పోలింగ్ కేంద్రానికి చేరుకున్నప్పటి నుంచి ఓటేసి బయటకు వచ్చే వరకు ఓటర్లు సహకరించాల్సి ఉటుంది.

**ఓటరు జాబితాలో పేరు తప్పనిసరి ..**
ఓటుహక్కు వినియోగించుకునే పోలింగ్ కేంద్రం వద్ద ఓటరు జాబితాలో ఓటరు తన పేరు కలిగి ఉండాలి. లేనిపక్షంలో ఓటేసేందుకు అనర్హులవుతారు. అందుకే ముందుగా తన ఓటు ఏపోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవడం ఓటరు ముఖ్య విధి. ఇందుకోసం సంబంధిత బిఎల్‌ఓ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు. బిల్‌ఓలు ఇచ్చే పోల్‌చిట్టీల వెనుక ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం సమాచారం లభిస్తుంది.

**ఎన్నికల నియమావళి పాటించాల్సిందే..**
ఓటుహక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి. పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల గుర్తులు, కండువాలు, వస్త్రాలు ధరించకూడదు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అధికారులు అనుమతించరు. సాధారణంగా ఓటరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లటమే కాకుండా భద్రత సిబ్బందికి సహకరించాలి. ఓటుహక్కు వినియోగించుకునే వారికి పోల్ చీటీ ఒక్కటే ప్రమాణికం కాదు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 16ధ్రువపత్రాలు ఏదైనా ఒకటి తీసుకెళ్తేనే ఓటేసేందుకు అవకాశం కల్పిస్తారు.

**టెండరు ఓటుకు అవకాశం..**
ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్తే ..ఆలోపే ఎవరైనా తన ఓటు వేసినట్లయితే సదరు ఓటరు.. ఎన్నికల నియమావళి 49-ఏ ప్రకారం టెండర్ ఓటేసే అవకాశం ఉంటుంది. అయితే ఈఓటును ఈవిఎం ద్వారా వేయటానికి వీలుపడదు. బ్యాలెట్ రూపంలో మాత్రమే వేయాల్సి ఉంటుంది. దీనికిసంబంధించిన ప్రక్రియ సదరు పివో ఆధ్వర్యంలో జరుగుతుంది. ఏపీవో ,అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఓటరు జాబితాలో చెక్ చేసుకుంటారు. ఓటు దుర్వినియోగం కావడటానికి అవకాశం తక్కువగా ఉంటుంది. అందుకే టెండర్ ఓట్లు దాదాపుగా నమోదు కావంటున్నారు అధికారులు.

**పోలింగ్ కేంద్రాల్లోకి వీరికి మాత్రమే అనుమతి..**
అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఓటరుతోపాటు పసిపిల్లలు, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మపరిశీలకులు, సెక్టోరల్ అధికారులు, ఈసీఐ ద్వారా అనుమతి పొందిన విలేకరులు, ఈసీఐ ద్వారా అనుమతి పొందిన ఇతరులుకు అవకాశం ఉంటుంది.

**వివిప్యాట్ ద్వారా నిర్ధారించుకోవచ్చు..**
ఈవిఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటం మొదలైనప్పటి నుంచి ఓటు సరిగ్గానే నమోదవుందా అనే సందేహం ఓటర్లకు కలుగుతుంది. అందుకే ఎన్నికల సంఘం ఈసమస్యకు వివిప్యాట్ యంత్రం ద్వారా పరిష్కారం చూపింది. ఓటరు తన ఓటుహక్కు ఉపయోగించుకున్న తర్వాత ఏగుర్తుపై ఓటేశారో ఏడు సెకన్లపాటు వీవీప్యాట్ మిషన్ తెరపై ఆగుర్తు కనిపిస్తుంది. దాని ఆధారంగా ఓటను నిర్ధారించుకోవచ్చు.ఓటేసిన గుర్తు తెరపై కనిపించే గుర్తు సరిపోలితేనే ఓటు పారదర్శకంగా పడినట్లు లెక్క. లేనిపక్షంలో పివోకు ఫిర్యాదు చేయవచ్చు.

**ఓటింగ్ ప్రక్రియ ఇలా..**
ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి (పివో), అదనపు ప్రిసైడింగ్ అధికారి (ఏపివో), ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో)విధులు నిర్వర్తిస్తారు. ఓటర్లు వీరికి సహకరించి ఓటు హక్కు వినియోగించుకోవాలి. తొలుత ఏపివో ..ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వ్యక్తి పేరు సంబంధింత పోలింగ్ కేంద్రం ఓటరు జాబితాలో ఉంటే ఓటరు గుర్తింపు, క్రమసంఖ్య..పేరు గట్టిగా చదివి వినిపిస్తారు. అభ్యర్థుల ఏజెంట్లు సరేనని ఒప్పుకుంటే ఒకసారి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు చెక్ చేస్తారు. అనంతరం ఓపివో -1 మూడు బాధ్యతలు (ఓటరుకు సిరా వేయడం. 17ఏ రిజిస్టర్‌లో ఓటరు వివరాలు నమోదు చేయడం. ఓటరు స్లిప్ రాయడం )నిర్వర్తిస్తారు. వీటి తర్వాత ఓటరు..ఓపివో -2 దగ్గరికి వెళ్తే పోల్ చీటి తీసుకుని కంట్రోల్ యూనియన్ (సియూ)లో బటన్ నొక్కి ఓటేసే అవకాశం కల్పిస్తారు. ఓటరు.. కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ఓటు వినియోగించుకుని బయటకు వస్తారు. ఇలా ఓటింగ్ ప్రక్రియ సాగుతుంది. ఈక్రమంలో ఏవైనా అనుమానాలు, సందేహాలు ఉంటే సంబంధిత ప్రిసై డింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. ఈవిధానాన్ని పివో పర్యవేక్షిస్తూ రెండు గంటలకోసారి నమోదైన పోలింగ్ శాతాన్ని సెక్టోరియల్ అధికారులకు చేరవేస్తారు.

## Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases:**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name and address of candidate :** **ANUMULA REVANTH REDDY,**
**H.NO. 1-209, KODANGAL VILLAGE & MANDAL,**
**VIKARABAD DISTRICT, TELANGANA - 509 338.**

**Name of political party** : **INDIAN NATIONAL CONGRESS PARTY**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **KAMAREDDY- 16.**

**I,** ANUMULA REVANTH REDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

**A) PENDING CRIMINAL CASES**

| (a) | (b) | (c) | (d) (e) | (f) | | (g) |
|---|---|---|---|---|---|---|
| **FIR No With Name and Address of Police Station Concerned** | **Case No. With Name of the Court** | **Section(s) of the concerned Acts/Codes involved (give no, of the Section, e.g. Section .... of IPC, etc.)** | **Brief Description of the Offence** | **Whether Charges have been framed (Mention YES or NO)** | **If answer against (e) is YES, then give the date of on which charges were framed** | **Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)** |
| F.I.R. No. 182/2023, Begum Bazar P.S. | C.C.No.9058/ 2023 on the file of Hon'ble XVII ACMM Hyderabad | Sec.294-B, 189, 506 IPC | Making allegations against the Police | NO | N/A | NO |
| F.I.R. No. 413/2023, Karimnagar II Town P.S. | N/A | Sec.153, 506, 504, 505 (2) IPC | Allegedly insulted the police image | NO | N/A | NO |
| F.I.R. No. 222/2023, Khammam I Town P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 320/2023, Nizamabad I Town P.S. | N/A | Sec.352, 505 (2), 189, 506, 504 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 790/2023, Saroornagar P.S. | N/A | Sec.504, 505(ii) IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 330/2023, Siddipet I Town P.S. | N/A | Sec.189, 352, 504, 505 (1), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 258/2023, Adilabad-I Town P.S. | N/A | Sec.189, 294-B, 352, 504, 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 113/2023, Kothagudem I Town P.S. | N/A | Sec.294 (b), 153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 345/2023, Jagital Town P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 114/2023, Medipalli P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 100/2023, Bhupalpally P.S. | C.C.No.939/ 2023 on the file of Principal Junior Civil Judge – cum – Judicial Magistrate of First Class, Bhupalapally | Sec.504, 505 (2) IPC | Allegedly using mischief words against ruling party | | | |
| F.I.R. No. 367/2023, Bhupalpally P.S. | N/A | Sec.153, 504, 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | | | |
| F.I.R. No. 59/2023, Bhupalpally P.S. | N/A | Sec.504, 505 IPC | Alleged using mischief words and inciting people. Action dropped | | | |
| F.I.R. No. 41/2023, Mogullapally P.S. | C.C.No.843/ 2023 on the file of Principal Junior Civil Judge – cum – Judicial Magistrate of First Class, Bhupalapally | Sec.504, 505 (2) IPC | Allegedly spoken false propaganda to damage reputation of Local MLA | | | |
| F.I.R. No. 140/2023, Kataram P.S. | N/A | Sec.153, 504, 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | | | |
| F.I.R. No. 180/2023, Gadwal Town P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | | | |
| F.I.R. No. 125/2023, Gadwal Rural P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | | | |
| F.I.R. No. 132/2023, Asifabad P.S. | N/A | Sec.189, 352, 294(b), 506, 504 IPC | Alleged speech against the Police for supporting ruling party | | | |
| F.I.R. No. 43/2023, Mahabubabad Town P.S. | N/A | Sec.504, 505, 506 IPC, Sec.3 (1)(r), 3(2) (va) of SC & ST (POA) Act, | Allegedly insulted the local MLA | | | |
| F.I.R. No. 210/2023, Mahabubnagar I Town P.S. | N/A | Sec.504, 505, 295-A, 153 a IPC | Allegedly making allegation against Minister for Prohibition & Excise. | NO | N/A | NO |
| F.I.R. No. 184/2023, Bhuthpur P.S. | N/A | Sec.504, 506, 505 (2), 153 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 499/2023, Jadcherla P.S. | N/A | Sec.504, 153, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 148/2023, Achampet P.S. | N/A | Sec.153, 504 r/w 34 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 313/2023, Nagarkurnool P.S. | N/A | Sec.153, 504 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 261/2023, Nalgonda I Town P.S. | N/A | Sec.505 (2) 504, 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 242/2023, Nalgonda II Town P.S. | N/A | Sec.505 (2), 504, 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 217/2023, Sangareddy Town P.S. | N/A | Sec.504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 588/2023, Patancheru P.S. | N/A | Sec.504, 505 (2) IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 324/2023, Suryapet II Town P.S., | N/A | Sec.153, 504, 505 (ii), 506 IPC | Making allegations against the Police department | NO | N/A | NO |
| F.I.R. No. 312/2023, Kodad Town P.S. | N/A | Sec.153, 504, 505 (ii), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 112/2023, Kodangal P.S. | N/A | Sec.505 (2), 504 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 146/2023, Wanaparthy Town P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 135/2023, Kothakota P.S. | N/A | Sec.153, 504, 505 (2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 32/2023, Mulugu P.S. | N/A | Sec.504, 505 (2), 506 IPC | Allegedly creating unrest between different groups | NO | N/A | NO |
| F.I.R. No. 190/2023, Makthal P.S. | N/A | Sec.153, 504, 505(2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R. No. 232/2023, Narayanpet Town P.S. | N/A | Sec.153, 504, 505(2), 506 IPC | Alleged speech against the Police for supporting ruling party | NO | N/A | NO |
| F.I.R.No.290/ 2022, Panjagutta P.S. | C.C.No.2832/ 2023 on the file of Hon'ble XIV ACMM, Hyderabad | 120b, 143, 145, 147, 149, 152, 153, 336, 341, 353, 427, 506 and U/ s. 3 of PDPP Act | Obstructed the duties of authorities | NO | N/A | NO |
| F.I.R.No.474/ 2022, Ghatkesar P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence. Action dropped | NO | N/A | NO |
| Private Complaint – Court referred case | C.C.No.135/ 2022 on the file of Hon' ble Spl. JFCM for Excise Cases | 499,500 | Defamation | NO | N/A | NO |
| F.I.R. No. 211/2021, Kamalapur P.S. | C.C.No.7775/ 2022 on the file of | Sec.188 IPC, Sec. 51(b) DM Act | Allegation of conducting the meeting more than permitted members | NO | N/A | NO |
| F.I.R. No. 38/2021, Saifabad P.S. | C.C.No.8710/ 2023 (court not allocated yet) | Sec.143, 147, 341, 290 r/w 149 IPC | Alleged obstruction to the free flow of traffic and provocative speeches | NO | N/A | NO |
| F.I.R. No. 132/2021, Peddavoora P.S. | C.C.No.185/ 2023 and the case was transferred to Nampally Court, Hyderabad | Sec.269, 188 IPC & Sec.57 Disaster Management Act | Participated in election campaign without having masks | NO | N/A | NO |
| F.I.R. No. 102/2021, Peddavoora P.S. | N/A | Sec.269, 188 IPC & Sec.57 Disaster Management Act | Participated in election campaign without having masks | NO | N/A | NO |
| F.I.R. No. 111/2021, Tirumalagiri (S) P.S. | N/A | Sec.269, 188 IPC & Sec.57 Disaster Management Act | Participated in election campaign without having masks | NO | N/A | NO |
| F.I.R. No. 19/2021, Chaitanyapuri P.S. | N/A | 341, 506, 504, 427 r/w 34 IPC | Allegedly using foul language and blocking traffic | NO | N/A | NO |
| F.I.R. No. 229/2021, Gandhinagar P.S. | N/A | 41 (A), 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 36/ 2021, Saifabad P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |

(మిగతా 3వ పేజీలో)

( 2వ పేజీ తరువాయి)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| F.I.R. No. 490/2021, L.B.Nagar P.S. | N/A | 341, 188, 90 r/w. 34 IPC Sec. 57 Disaster Management Act | Participated in election campaign without having masks | NO | N/A | NO |
| F.I.R. No. 165/2020, Marredpally P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence. Action dropped | NO | N/A | NO |
| F.I.R. No. 118/2020, Uppanunthala P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence. Action dropped | NO | N/A | NO |
| F.I.R. No. 226/2020, Narsingi P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence. Action dropped | NO | N/A | NO |
| F.I.R. No. 109/2020, Kodangal P.S. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence. Action dropped | NO | N/A | NO |
| F.I.R. No. 224/2020, Narsingi P.S. | N/A | Sec.188, 287 IPC, 109, 201, 120 (B) IPC and Sec.11 (A) r/w 5 A of the Aircraft Act, 1934 | Disobedience of Orders of Public Servant | NO | N/A | NO |
| F.I.R.No. 691/ 2019,Jubilee Hills P.S. | N/A | 341, 353 & 332 IPC | Allegedly obstructing the police while discharging their duties | NO | N/A | NO |
| F.I.R.No.52/ 2019, Lalaguda P.S. | N/A. | 171(C) r/w. 171 (F) IPC Sec 120 of RP Act | Alleged undue influence of voters. Police Disposal vide ACP proceeding No.484/ 2019 | NO | N/A | NO |
| F.I.R. No. 288/2019, Huzurnagar P.S. | C.C.No.647/ 2022 | Sec.341, 188 r/w 34 IPC | Conducting Road Show by violating the MCC Rules | NO | N/A | NO |
| F.I.R. No. 263/2019, Garidepally P.S. | C.C.No.622/ 2022 | Sec.341, 188 IPC | Conducting Road Show by violating the MCC Rules | NO | N/A | NO |
| F.I.R. No. 267/2019, Garidepally P.S. | C.C.No.623/ 2022 | Sec.188 IPC | Conducting Road Show by violating the MCC Rules | NO | N/A | NO |
| F.I.R. No. 187/2019, Neredcherla P.S. | C.C.No.688/ 2022 | Sec.341, 188 r/w 34 IPC and Sec.30 of Police Act, 1861 | Conducting Road Show by violating the MCC Rules | NO | N/A | NO |
| F.I.R. No. 255/2019, Mattampally P.S. | C.C.No.654/ 2022 | Sec.341, 188 r/w 34 IPC | Conducting Road Show by violating the MCC Rules | NO | N/A | NO |
| F.I.R.No.6/ 2018,Enforcement Directorate | S.C.No.242/ 2021 on the file of Hon'ble Metropolitan Sessions Judge, Hyderabad | 45 (1),3,4, 8(5) of Prevention of Money Laundering Act | Allegations of money laundering in the attempt of bribing in relation to MLC Elections | NO | N/A | NO |
| F.I.R. No. 241/2018 Narsapur Police Station, Medak District | N/A | 188 IPC | Violating the rules of Model Code of conduct | NO | N/A | NO |
| F.I.R. No. 115/2018 Kowdipally Police Station | C.C. No.25/ 2023 on the file of Hon'ble Spl. JFCM Excise Cases | 341, 188, 504, 506 IPC | Abusing and threatening to opposition party | NO | N/A | NO |
| F.I.R. No. 217 of 2017 Abid Road Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 305 of 2017 Saifabad Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 232 of 2017 Saifabad Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 85 of 2017 Abid Road Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 145 of 2017 Saifabad Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 17 of 2017 Sultan Bazar Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 649 of 2016 Punjagutta Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 276 of 2016 Gachi bowli Police Station, Hyderabad | N/A | 447, 427, 506 R/W 34 IPC | Instigation to cause criminal trespass | NO | N/A | NO |
| F.I.R. No. 603 of 2016 Punjagutta Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 404 of 2016 Jubilee Hills Police Station, Hyderabad | N/A | 504, 290, 188 IPC and 21/76 of C.P. Act | Violation of the promulgation orders of the competent authority | NO | N/A | NO |
| F.I.R. No.247/2016, Osmania University Police Station, Hyderabad City District | C.C.No.371/ 2022 on the file of Hon'ble Spl. JFCM for Excise | 290, 188 IPC & 21/76 OF C.P. Act | Violation of the promulgation orders of the competent authority | NO | N/A | NO |
| F.I.R. No. 18 of 2016 Gachi bowli Police Station, Hyderabad | N/A | 145 Cr.P.C. | Order passed in relating to a dispute arisen out of a landed property. | NO | N/A | NO |
| F.I.R. No. 15 of 2016 Gachibowli Police Station, Hyderabad | N/A | 447, 427, 506 R/W 34 IPC, 3(IV) 3(X) SC/ ST POA ACT | Trespass, demolition of plots and abused in the name of caste | NO | N/A | NO |
| F.I.R. No. 260 of 2015 Marred pally Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R.No. 155 of 2015, Kodangal Police Station, Mahabubnagar Dist. | N/A | 147, 148, 341, 427, 290,353, R/W 149 IPC, SEC.3 OF PDPP Act | Gathering at market yard with followers, obstructed the duties of authorities | NO | N/A | NO |
| F.I.R.No. 500 of 2015, Malkajgiri Police Station, Rachakonda | N/A | 341, 188 IPC R/W 34 IPC | Violation of the promulgation orders of the competent authority | NO | N/A | NO |
| F.I.R.No. 452 of 2015, Kushaiguda Police Station, Rachakonda | N/A | 506, 509, 188, 144 IPC, O CPA | Used mike in public place and insulted opponents, violation of the promulgation orders of the competent authority | NO | N/A | NO |
| F.I.R. No. 11/ ACB/CR/1/ 2015, ACB CITY RANGE-1 POLICE STATION, HYDERABAD | Principal Special Judge for SPE & ACB Cases, City Civil Court, Hyderabad( C.C. No.15/ 2016) | 12 of PC Act & 120B, 34 of IPC | Attempt of bribing in relation to MLC Elections | NO | N/A | NO |
| F.I.R. No. 152 of 2015 Saifabad Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R.No. 940 of 2014 Saifabad Police Station, Hyderabad | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R.No. 406 of 2014, Uppal Police Station, Rachakonda | N/A N/A | 420, 196, 200, 209, 447, 427, 506, 354, 423, 120 (b) R/W. 34 IPC, SEC.156(3) Cr.P.C. | Trespassedand demolished the compound wall and abused in filthy language | NO | N/A | NO |
| F.I.R.No. 57 of 2014 Kondangal Police Station, Mahabubnagar | N/A | 107 Cr.P.C. | Violation of the promulgation orders of the competent authority | NO | N/A | NO |
| F.I.R.No. 3 of 2012 Maddur Police Station, Mahabubnagar Dist. | N/A | 34 IPC, 3 PDPPA, 427 IPC | Demolition of foundation flake | NO | N/A | NO |
| F.I.R.No.499 of 2011 Saifabad Police Station, Hyderabad. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R.No.790 of 2010 Saifabad Police Station, Hyderabad. | N/A | 151 Cr.P.C. | Prevention of committing any cognizable offence | NO | N/A | NO |
| F.I.R. No. 326/2002 Jubilee Hills Police Station, Hyderabad | | 468, 417, 420, 120 (b), 406, 423, 426, 465, 467, 477-A IPC & 79(i)(f), 79(i)(h) and Sec. 83(B)(i)(d) of APCS Act, 1964 | General body of the Jubilee Hills Co-op. Society had transferred the plots contrary to the bye-laws | NO | N/A | NO |

Sd/-
**ANUMULA REVANTH REDDY**
Indian National Congress Party
KAMAREDDY - 16. Telangana

